# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 330 | వరంగల్ | ఆదివారం, 11 అక్టోబర్ 2026 | పేజీలు : 02


## పాలకుర్తి ఎస్సైగా ఊర సృజన కుమార్



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు సబ్ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా కారణాలతో తక్షణమే అమల్లోకి వచ్చేలా ఈ బదిలీలు, పోస్టింగ్‌లు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ నుంచి బదిలీ అయిన అధికారులకు కొత్తగా కేటాయించిన పోలీస్ స్టేషన్లలో పోస్టింగ్‌లు ఇచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన బదిలీల్లో భాగంగా పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ డి.పవన్ కుమార్‌ను ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఎస్ఐ ఉరా సృజన్ కుమార్‌ను పాలకుర్తి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక

- వచ్చే సంవత్సరం పాలకుర్తి రిజర్వాయర్లో బతుకమ్మ వేడుకలు
- ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాలకుర్తి పట్టణ మహిళలతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర ప్రత్యేకతను చాటిచెబుతుందని తెలిపారు.బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆనందాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. తెలంగాణ ఆడపడుచులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

**వచ్చే సంవత్సరంలో రిజర్వాయర్ లోనే బతుకమ్మ వేడుకలు**

పాలకుర్తి రిజర్వాయర్ పనులు పూర్తి చేసి వచ్చే సంవత్సరంలో బతుకమ్మ వేడుకలను జరుపుకుంటామని ఎమ్మెల్యే యశశ్మిరెడ్డి అన్నారు. రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయని, ఈ పనులు పూర్తి చేసుకొని, ఆ రిజర్వాయర్ లోనే బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, ఎర్రబెల్లి రాఘవ రావు, వీరమనేని యాకాంతరావు, పులి గణేష్ గౌడ్, కామారపు సునీల్, ఆకుల నాగరాజు, ఎండి. యాకూబ్, ఎండి సలీం, పన్నీర్ వెంకన్న, చిలువేరి కృష్ణమూర్తి, పన్నీర్ వెంకన్న, గాదేపాక భాస్కర్, ఆదినారాయణ, కిషన్ నాయక్, స్థానిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## బతుకమ్మ సంబరాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఆరో వార్డులో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకల్లో ఆడపడుచులతో కలిసి ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల, పట్టణ నాయకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**హన్మకొండ లో..**

హన్మకొండ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు పాల్గొని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు.

## టీపీటీఫ్ మండల అధ్యక్షుడిగా సతీష్





**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** టీపీటీఫ్ నూతన కమిటీ ఎంపిక. శనివారం పెద్దవంగర మండలం టీపిటీఎఫ్ మండల అధ్యక్షులు గా చిక్కాల సతీష్ ప్రధాన కార్యదర్శి గా వాళ్ళలా శ్రీనివాస్ ఎన్నిక అయినట్టు జిల్లా ఉపాధక్షులు,ఎన్నికల అధికారి తండ ప్రభాకర్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలు,కళాశాలలు,యూనివర్సిటీలను పరిరక్షించుకోవడానికి విద్యార్థులు,ప్రజాస్వామ్య శక్తులు ఉద్యమించాలన్నారు.. రాష్ట్రము లో ప్రభుత్వ విద్యా సంస్థలు బాగుచేయకుండా కొత్త పేర్లతో నూతన విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం ఎందుకని ప్రశ్నించారు.ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి,ఉపాధ్యాయుల నియామకం చేపట్టి వాటిని పరిరక్షించాలని అన్నారు. మండల అధ్యక్షులు చిక్కాల సతీష్,రాష్ట్ర కౌన్సిలర్ ఐలయ్య గారలు మాట్లాడుతూ ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్ లకి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు..ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు..పాఠశాలలు కుదించడం సరికాదన్నారు...దీని వల్ల గిరిజన,ఆదివాసీ బిడ్డలు విద్య కు దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.తండాకో,గ్రామానికో పాఠశాల అవసరం లేదు అనడం సరికాదన్నారు...నూతన కమిటీ అధ్యక్షులుగా మరోసారి చిక్కాల సతీష్,ప్రధాన కార్యదర్శి గా వాళ్ళలా శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ గా లక్ష్మణ్ ఉపాధ్యక్షులు గా యుగేందర్,లావణ్య,కార్యదర్శులు గా దయాకర్ ఎల్ల గౌడ్,కోట మురళి వివిధ కమిటీ ల కన్వీనర్ లు దేవేందర్,తిరుపతి రెడ్డి,చిరంజీవి,యాకయ్య లూ ఎన్నిక అయ్యారు.. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ,విద్యారంగా,సామాజిక సమస్యల సాధనుకు టీపీటీఫ్ పాటుపడుతుందన్నారు...సంఘా బలోపేతానికి కృషి చేస్తామన్నారు .కార్యక్రమం లో సీనియర్ నాయకులు పెండ్లి రవీందర్ రెడ్డి, కోట వెంకటేశ్వర్లు, నర్సయ్య లు పాల్గొన్నారు..



# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ


















Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341